భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 12: భార్యను వేధిస్తున్న భర్తపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో గృహహింస కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనగర్ కాలనీలోని శాలివాహన నగర్‌లో నివాసముంటున్న కంచర్ల భాగ్యలత (40) బ్యూటీషియన్. ఆమెకు పదేళ్ల కిందట సీహెచ్. లక్ష్మణ్‌తో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. పెళ్లయిన రెండేళ్ల పాటు బాగానే చూసుకున్న లక్ష్మణ్.. ఆ తర్వాత భార్యను రకరకాలుగా వేధించడం మొదలుపెట్టాడు. బ్యూటీషియన్‌గా 14 ఏండ్లుగా పనిచేస్తున్న భాగ్యలతను కస్టమర్ల ముందే అవమానించేలా మాట్లాడటం, దూషించడంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అనేకసార్లు ఆమెను అనుమానించడం, చంపుతానంటూ బెదిరించడంతో పాటు ఎవరికైనా చెబితే కూతుర్ని సైతం చంపేస్తానంటూ హెచ్చరించాడు. అతడి వేధింపులు ఎక్కువ కావడంతో పాటు గత కొన్ని రోజులుగా కులం పేరుతో దూషిస్తూ..చెడుగా ప్రచారం చేస్తుండటంతో విసిగిపోయిన బాధితురాలు.. ఇటీవల మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన మహిళా పోలీసులు.. ఆ కేసును జూబ్లీహిల్స్ పోలీసులకు బదిలీ చేయడంతో ఇక్కడ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

చెట్లు నరికినందుకు..

శామీర్‌పేట, ఏప్రిల్ 12 : అక్రమంగా చెట్లను నరికివేస్తూ.. రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ శాఖ సిబ్బంది సీజ్ చేశారు. శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామ పరిధిలోని కుడి చెరువు కట్టపై కొందరు అక్రమంగా చెట్లను నరికి వేస్తూ.. రవాణా చేస్తున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ సిబ్బంది వెంకటేశ్, హరికృష్ణ చెట్ల కట్టలను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. ఈ విషయంపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్‌ను వివరణ కోరగా.. రెవెన్యూ సిబ్బంది చెట్లను కొట్టేందుకు ఉపయోగించిన పని ముట్లతో పాటు కట్టలు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. అక్రమంగా చెట్లు కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

గంజాయి స్మగ్లింగ్.. ఇద్దరి అరెస్ట్

నిఘా పెట్టి..పట్టుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తితో పాటు నగరంలో గంజాయి విక్రయిస్తున్న మరో వ్యక్తిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 20 వేల విలువజేసే రెండు కిలోల గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన కైబర్త గిరిధారి (38) హమాలీ. సులభంగా డబ్బు సంపాదించేందుకు గంజాయి స్మగ్లింగ్‌ను ఎంచుకున్నాడు. 2009 నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు తన స్వస్థలం నుంచి గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలోనే నగరంలోని తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నల్ల రోహిత్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. రోహిత్ స్థానికంగా గంజాయి విక్రయిస్తుంటాడు. రోహిత్‌కు సైతం గిరిధారి రూ.10 వేలకు కిలో చొప్పున గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఇందులో భాగంగానే రోహిత్ కుమార్ నుంచి రూ.10 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్న గిరిధారి, ఇటీవల ఒడిశాకు వెళ్లి, అక్కడ కిలో రూ.2,500 చొప్పున రెండు కిలోల గంజాయి కొనుగోలు చేసి, నగరానికి తీసుకొచ్చాడు. అనంతరం శుక్రవారం ఉదయం మేడ్చల్, రేకుల బావి చౌరస్తా వద్ద గంజాయిని రోహిత్‌కు అందజేస్తుండగా అప్పటికే సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు నిఘా పెట్టి నిందితులిద్దరినీ పట్టుకుని, అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును మేడ్చల్ పోలీసులకు అప్పగించారు.

చైన్ స్నాచర్ అరెస్టు

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలను చూపుతున్న పోలీసులు

కాప్రా, ఏప్రిల్ 12: చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న కారు డ్రైవర్‌ను కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి మూడు బంగారు పుస్తెల తాళ్లు (67 గ్రాములు), బైకుతో సహా మొత్తం రూ.5,58,000 విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. హన్మకొండ జిల్లాకు చెందిన పుట్ట హరి కృష్ణ ఉపాధి కోసం వచ్చి చెంగిచర్లలో నివాసముంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తాగుడు, గుట్కాలకు అలవాటుపడిన అతడికి ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. డబ్బు కోసం నేరాల బాట పట్టాడు. ఒంటరిగా వెళ్లే మహిళల మెడల్లోనుంచి బంగారు గొలుసులను దొంగిలించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో అతడు కుషాయిగూడ, కీసర, సైదాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మూడు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. అతడిపై నిఘా పెట్టిన పోలీసులు చెంగిచర్లలోని మెరిడియన్ పాఠశాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం నిందితుడిని అరెస్టు చేసి, అతడి నుంచి మూడు బంగారు గొలుసులు, బైకును స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

భవనం పైనుంచి పడి కూలీ మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 12 : భవనం పైనుంచి పడి పెయింటర్ మృతి చెందాడు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. శామీర్‌పేట గ్రామానికి చెందిన భిక్షపతి (46) పెయింటర్. శామీర్‌పేటలోని ఒక సంస్థ భవనం రెండో అంతస్తులో గురువారం అతడు పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు తాడు తెగిపోవడంతో భవనం పైనుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నీటి బకెట్‌లో పడి బాలిక మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 12: ఆడుకుంటూ ఓ బాలిక నీటి బకెట్‌లో పడి మృతి చెందింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చింతల్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన సుధాకర్ ప్రైవేటు ఉద్యోగి. అతడి భార్య బిందు శుక్రవారం మధ్యాహ్నం ఇంటిలో పనిలో ఉండగా.. కుమార్తెలు ఐదేళ్ల ఆధ్య, రియా(1) ఆడుకుంటున్నారు. కొంత సేపటి తర్వాత తల్లి గమనించగా.. రియా నీటి బకెట్‌లో పడిపోయి కనిపించింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలికను చింతల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

సిటీబ్యూరో/మాదాపూర్, ఏప్రిల్ 12: పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని మాదాపూర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్ చందానాయక్ తండాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అక్రమంగా గ్యాబ్లింగ్ అడ్డాను నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎస్ఓటీ, మాదాపూర్ పోలీసులు కలిసి దాడులు జరిపి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.2,71,500 నగదు, 9 సెల్‌ఫోన్లు, 2 సెట్ల పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

బెట్టింగ్‌కు అలవాటుపడి.. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12: బెట్టింగ్‌లకు పాల్పడిన ఓ వ్యక్తి ఆర్థికంగా నష్టపోయాడు. ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కూడా అతడిని మరింత ఇబ్బందికి గురి చేసింది. దీంతో జీవితంపై విరక్తితో అతడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన కమ్మరి మహిపాల్ (39) కొద్ది రోజుల కిందట తన భార్యతో కలిసి నగరానికి వలసొచ్చి కుత్బుల్లాపూర్‌లోని భాగ్యలక్ష్మి కాలనీలో ఉంటున్నాడు. వృత్తిరీత్యా ప్రైవేట్ టీచర్. అతడి భార్య ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నది. మహిపాల్ బెట్టింగ్‌కు బానిసయ్యాడు. ఇటీవల తాను ఉంటున్న ప్రాంతం నుంచి స్కూటీపై వెళ్తూ ఓ నాలుగేళ్ల బాలుడిని ఢీ కొట్టాడు. బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. భయాందోళనకు గురైన అతడు తన సొంతూరుకు వెళ్లాడు. బాలుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని, సమస్యను పరిష్కరించుకునేందుకు తిరిగి వచ్చాడు. అప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అతడిని.. బాలుడి విషయం తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. గురువారం సాయంత్రం అతడి భార్య ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాష్ డ్రైవింగ్ వద్దన్నందుకు దాడి

బంజారాహిల్స్, ఏప్రిల్ 12: ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దన్నందుకు ఓ వ్యక్తిని అటకాయించి చితకబాదారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని వెంకటేశ్వరనగర్‌లో నివాసముంటున్న చౌహాన్ శ్రీను స్థానికంగా జ్యూస్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 8న రాత్రి అతడు మేనల్లుడు పరమేశ్‌తో కలిసి బైక్‌పై బంజారాహిల్స్ రోడ్ నం. 14 నుంచి సర్వీ హోటల్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో రెండు కార్లు వేగంగా ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ఓవర్ టేక్ చేసుకునేందుకు యత్నిస్తూ.. బైక్‌పైకి వచ్చాయి. దీంతో అంతవేగంగా ఎందుకు వెళ్తున్నారు.. అంటూ శ్రీను ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన కారులోని వ్యక్తులు జహీరానగర్ సమీపంలో కార్లను ఆపి.. అక్కడికి చేరుకున్న శ్రీనుతో పాటు పరమేశ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రీను, తదితరులు ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుల కోసం గాలిస్తున్నారు.

మద్యం మత్తులో సైకో వీరంగం

బంజారాహిల్స్, ఏప్రిల్ 12: మద్యం మత్తులో సైకో వీరంగం సృష్టించాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ గార్డును బలంగా కర్రతో కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. వెంకటగిరి నివాసి అనిల్‌కుమార్ జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిస్తున్నాడు. ఇందిరానగర్ నివాసి సైకో అయిన అల్లూరు శ్రీకాంత్ (30) గురువారం రాత్రి స్టూడియో వద్దకు వచ్చాడు. స్టూడియోలోకి అనుమతించాలని, సూపర్‌వైజర్‌ను కలుస్తానంటూ గట్టిగా కేకలు పెడుతూ గేటువద్ద న్యూసెన్స్‌కు పాల్పడ్డాడు. ఈ సమయంలో లోపల ఎవరూ లేరని, ఉదయం పూట రావాలని సెక్యూరిటీ గార్డు అనిల్‌కుమార్‌తోపాటు మరో సెక్యూరిటీ గార్డు చెప్పి గేట్లు మూశారు. దీంతో శ్రీకాంత్ పెద్ద పెద్ద బండరాళ్లు తీసుకొచ్చి స్టూడియో గేట్లపై విసిరాడు. దీంతో బయటకు వచ్చిన అనిల్‌కుమార్‌ను తీవ్ర పదజాలంతో దూషించిన శ్రీకాంత్.. పెద్ద కర్రతో దాడి చేశాడు. అనిల్‌కుమార్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. అతడిని అమీర్‌పేటలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని వైద్యులు తెలిపారు. శుక్రవారం బాధితుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితుడు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు గతంలో కూడా పలువురిపై దాడులకు పాల్పడి, అరెస్టయినట్లు విచారణలో తేలింది.

చర్లపల్లి జైలులో ఖైదీలపై దాడి?

అలాంటిదేమి లేదన్న అధికారులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): చర్లపల్లి కేంద్ర కారాగారంలో కొందరు ఖైదీలపై సిబ్బంది దాడిచేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో మానస బ్యారక్‌లో ఉన్న నలుగురు రిమాండ్ ఖైదీలపై కొందరు జైలు సిబ్బంది దాడి చేశారని, ఈ దాడిలో గాయపడిన ఖైదీలకు జైలులో ఉన్న దవాఖానలో చికిత్స అందిస్తున్నట్లు సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై జైలు అధికారులను వివరణ కోరగా.. చర్లపల్లి జైలులో ఎలాంటి ఘటన జరగలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

బైక్‌పై వెళ్తుంటే..

బంజారాహిల్స్, ఏప్రిల్ 12: బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలోంచి దుండగులు గొలుసు లాక్కెళ్లారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 11లో నివాసముంటున్న బండి శ్రీవిద్య శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో తన కుమార్తెను స్కూల్ బస్సు ఎక్కించేందుకు బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దకు బైక్‌పై బయలుదేరారు. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని యూకో బ్యాంక్ సమీపంలోకి రాగానే వెనుకనుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె మెడలోంచి రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని వేగంగా దూసుకెళ్లారు. చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన దుండగుల వయస్సు సుమారు 20 నుంచి 25 ఏండ్ల ఉంటుందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు ఐపీసీ 382 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311979_All

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బద్రీ, కేదార్ 14రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

★మహదేవ టూర్స్: చార్‌ధామ్ యాత్ర 26 మే, జోధామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

PLOT FOR SALE

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో పూల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

★VIJAYAWADA HIGH WAY HMDA & RERA APPROVED FULLY DEVELOPED VILLA OPEN PLOTS 50ACRES BEFORE IN CHOUTPAL UNDER MUNICIPALITIE Call: 9989032598 NT-327997

★రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్ X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్ర: 7095344396. NT-319999

కమర్షియల్ ప్రాపర్టీ SALE

★ABIDS Surylok Complex, 600 Sft. N/F, Ground Floor Shop for Sale. Suitable: Showroom, Office, Stationary & Beauty Parlour etc. Parking for Staff, Client's: 9849039094. NT-311822

PLOTS AND HOUSES FOR SALE

★*Plots and Houses for Sale*. Location: Nagi Reddy Colony, Kistamma Enclave, Alwal, Hyd. *8328121841*. NT-327880

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

HOUSE FOR SALE

★పహాన్ చెరువు దగ్గర ఇండ్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460 NT-311824

FLAT FOR SALE

★ Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

LOSS OF ORIGINAL DOCUMENTS

I, MITTAKORI SRI DEVI W/o. MITTAKORI MURALI GOUD, Age: 41 Yrs., Occ: Housewife, R/o. H.No:3-91/C, 3-130/2, Goutam Nagar, Patancheru, Municipality, Patancheru, Medak District, TS-502319. I Lost my Original Documents i.e, a) Original Sale Deed Document, b) Hospital bills, c) ATM Card, d) Aadhar Card, e) Office Bills, f) Birth Certificate on 14 August 2023 when I was House # 8-3-228/455/A, Rahamathnagar, Yosufguda shifiting time loss bond Papers If any body found please contact: 9866666742

WANTED

★అర్జెంటుగా (డైలీ) పేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ కావలెను. 1,000-2000/-, (తెలుగు) మాట్లాడే టి॥ కాల్, సె॥ గార్డ్స్ స్టాఫ్ కావలెను. స్పాట్ జాయినింగ్ (All Areas). Ph: 6309433980, 7396900132. NT-327998

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ షిఫ్ట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★కోఠిలోగల టిఫిన్ సెంటర్‌లో పని చేయుటకు హౌస్‌కీపింగ్ M/F కావలెను. సైదాబాద్, సాగర్ రింగ్ రోడ్, హయత్ నగర్‌లో ఆయాలు, వార్డ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, కొత్తపేటలో పేషెంట్ కేర్ కావలెను. 8374963797. NT-340413

★RTC X రోడ్స్ అశోక్ నగర్, బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంట మనుషులుగా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+ భోజనం. ఫోన్: 9292101119 NT-311982

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311823-All

SECURITY GUARDS & DRIVERS

★ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మదినగూడ, చింతల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

CHANGE OF NAME

★I, Jakkidi Sravani D/o Jakkidi Venkat Reddy W/o. Goshike Sai Kiran R/o. 7-112/C/64, Orchid Residency, Balapur, Rangareddy changed my name to Goshike Sravani Sai Kiran for all purposes. NT-4818

★I, Eluri Prithvi W/o, Lankalapalli Venkatram Satish R/o. 2807, Block 5, Myhome Avatar, Narsingi, Hyderabad - 500089. have changed my name to Lankalapalli Prithvi. NT-33856

CHANGE OF NAME

★I, KOTA DAMODAR KAMATH S/o: KOTA GUNDU RAO, R/o 25-216A, SANJEEVA NAGAR, BEHIND RAMALAYAM, NANDYAL, ANDHRA PRADESH, have changed my name as KOTA DAMODAR KAMATH from DAMODAR RAO KOTA. Please consider spouse name KOTA DAMODAR KAMATH in my spouse SRIDEVI KOTA passport. NT-328324

★I, Deepa Patvari, W/o. Venkatesh Patvari, (My name as after my Marriage), R/o. Chandanagar, Hyderabad, I am Changing my name as Y.Deepa (My name was before my Marriage). NT-299287

★I, Bhanu Shankar Thirugudu S/o, Thirugudu Lachaiah R/o Flat No. 301, Padmanabha Residency, Padma Sri Hills, Bandlaguda Jagir, Hyderabad. 500030 have changed my name to Thirugudu Bhanu Shankar Yadav. NT-33876

★I, TELAPROLU PADMA alias TELAPROLU PADMAVATHI, D/o YADLAPALLI CHINNA RAGHAVULU, R/o H.No. 30-264/A/8/2, Tirumala Residency, Old Safilguda, Medchal-Malkajgiri-500056, Telangana, have changed my name as TELAPROLU PADMAVATHI. NT-327896

LOST

★I, Kandepaneni Ajay Kumar S/o Kandepaneni Satyanarayana R/o 3-90, Kothapeta, Mahabubabad, T.S, pin 507211., have lost my original Passport bearing No. H0898034, while I was traveling from Gachibowli to Kajaguda. If found please return the same to above address or Call: 9502776655 NT-327897

★I, VENTRAPRAGADA MOHAN SAI SRINIVAS, SON OF PRABHAKARA RAO VENTRAPRAGADA, Present resident of villa 166, Spanzilla gated Community, Parvathapur road, Peerzadiguda, Hyderabad, Telangana-500039.,I have lost Original SALE Deed Document No.2825/2022, while House Sh